# ఆటోడ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- ఈసీఐఎల్ చౌరస్తాలో ఆటోలో ప్రయాణించిన ఎమ్మెల్యే



ఈసీఐఎల్ చౌరస్తాలో ఆటో యూనియన్ నాయకులతో కలిసి ఆటోలో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

చర్లపల్లి, డిసెంబర్ 19 : ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఎమ్మెల్యే .. ఈసీఐఎల్ చౌరస్తాకు ఆటోలో ప్రయాణించిన అనంతరం కాప్రా ప్రెస్‌క్లబ్‌లో ఆటో డ్రైవర్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్లు జీవనోపాధి కోల్పోయారని, కుటుంబపోషణ కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు ఆటో ఈఎంఐలు చెల్లించలేని పరిస్థితి నెలకొందని, వెంటనే ప్రభుత్వం ఆటో డ్రైవర్లను గుర్తించి పదివేల జీవన వేతనం చెల్లించేందుకు చర్యలు తీసుకొని వేతన భద్రత కల్పించాలని ఆయన కోరారు. నియోజకవర్గ పరిధిలోని ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, ఆటో డ్రైవర్లకు సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, ఆటో యూనియన్ నాయకులు లక్ష్మీనారాయణ, నగేశ్, గోవింద్, శ్రీరాం, అంజనేయులు, గోవర్ధన్, శేషయ్య, అని ల్, రమేశ్, నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు వం జరి ప్రవీణ్, రహీం, ఎంకిరాల నర్సింహా, గంప కృష్ణ, బచ్చన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, పనగట్ట చక్రపాణి, బాబుగౌడ్, కనకయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు

# సమన్వయంతో అభివృద్ధిపై దృష్టి పెట్టాలి..

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి


బోయిన్‌పల్లిలోని కార్యాలయంలో అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, డిసెంబర్ 19: అధికారులు సమన్వయంతో అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం అల్వాల్ సర్కిల్‌లోని వివిధ విభాగాల అధికారులతో అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వాటర్ వర్క్స్ అధికారులు ప్రజలకు నీటికి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్య పనులను నిర్లక్ష్యం చేస్తే ప్రజలకు ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని, ఉదయాన్నే పారిశుధ్య కార్మికులతో కలసి అధికారులు పారిశుధ్య నిర్వహణను పరిశీలించాలని అన్నా రు. ట్రేడ్ లైసెన్స్‌లను సకాలంలో రెన్యూవల్ చేయక ముందు మరోసారి తనిఖీలుచేసి సంతృప్తి చెందితే తప్ప రెన్యూవల్ చేయ కుండా తగిన మార్పులు చేసిన తర్వాతనే రెన్యూవల్ చేయాలని అన్నారు. ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని కలసి లైసెన్స్ తీసుకోవాలని అవగాహన కల్పించాలని అన్నారు. పేదల ఆరోగ్యం కాపాడడానికి బస్తీలలో కేసీఆర్ ప్రభు త్వం బస్తీ దవాఖానలు ప్రారంభించిందని, ఆరోగ్య శాఖ సిబ్బం ది వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గర్భిణుల పేర్లు నమోదు చేసుకుని ప్రసవాలను ప్రభుత్వ దవాఖానలో చేసుకునే మాదిరిగా ప్రోత్సహించాలని అన్నారు. ఎంటమాలజీ అధికారులు దోమల నివారణ కోసం కాలనీలలో ఫాగింగ్ చేయాలని, చెరువుల్లో దోమలు పెరగకుండా రసాయనాలను డ్రోన్‌లతో చల్లాలని అన్నారు. రెవెన్యూ అధికా రులు భూసమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పౌర సేవా కేంద్రాలు సమస్యలను గుర్తించి సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, వాటర్ వర్క్స్ జీఎం సునీల్, ఈఈ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే బండారి

రామంతాపూర్,డిసెంబర్ 19 : రామంతాపూర్ సమగ్రాభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం గాంధీనగర్ మల్టీ పర్పస్ ఫంక్షన్‌హాల్‌లో రామంతాపూర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాలు బండారిని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రామంతాపూర్ డివిజన్ కార్యకర్తలు సమష్టికృషితో పనిచేసి తనను భారీ మెజార్టీతో గెలిపించారని.. వారిని మరవనని, కడుపులో పెట్టుకొని చూసుకుంటానని తెలిపారు. కాలనీల్లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరిస్తానన్నారు. అందరి సహకారంతో కాలనీలను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ప్రజా సమస్యలు ఏమి ఉన్నా తమ దృష్టికి తేవాలన్నారు. అనంతరం పలు కాలనీల సంక్షేమ సంఘాలు, అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు ముత్యాల నర్సింహా, పాలకూర శ్రీకాంత్ గౌడ్, తిప్పని సంపత్‌కుమార్, బోసాని పవన్‌కుమా ర్, దయాకర్‌రెడ్డి, సంధ్యారాణి, మంజుల, శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సంపత్‌రావు, సూరంశంకర్, చాంద్ పాషా, ముస్తాక్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కరించండి..

కాప్రా, డిసెంబర్ 19: కాప్రా డివిజన్ మహ్మదీయకాలనీ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ కాలనీ ప్రతినిధులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కోరారు. ఈ మేరకు మహ్మదీయ కాలనీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ ఉప్పల్ డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు ఎంకే బద్రుద్దీన్ ఆధ్వర్యంలో కాలనీవాసులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐదేండ్లుగా తాము డ్రైనేజీ సమస్యలు ఎదుర్కొంటున్నామని, జీహెచ్ఎంసీ అధికారులతో పాటు ఇతర ప్రజాప్రతినిధులకు ఎన్నోసార్లు వినతిపత్రం ఇచ్చినా కాలనీ మురుగు సమస్యలు పరిష్కారం కాలేదని వాపోయారు. కాలనీ ప్రవేశమార్గం వద్ద ఎప్పటికీ నిలిచి ఉండే మురుగు సమస్యను తీర్చేవారు కరువయ్యారని, కాలనీ డ్రైనేజీ సమస్యలను తీర్చాలని వారు కోరారు. ఇప్పటికైనా ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని వారు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీలో డ్రైనేజీ సమస్యలు తీరుస్తానని అన్నా రు. ఈ కార్యక్రమంలో చాంద్‌పాషా, కాలనీవాసులు పాల్గొన్నారు.

## కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి..

చర్లపల్లి, డిసెంబర్ 19 : చర్లపల్లి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని పెద్ద చర్లపల్లిలో సర్కిల్ ఏఈ స్వరూప, వాటర్ వర్క్స్ ఏఈ రోహిత్‌తో కలిసి ఆమె పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని, పెద్ద చర్లపల్లి బస్టాప్‌లో నిరుపయోగంగా మారిన మూత్రశాలలను అందుబాటులోకి తీసుకువచ్చేందు కు, మంచి నీటి సౌకర్యం కల్పించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. అలాగే.. శ్మశానవాటికలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్‌యాదవ్, కొమ్ము సురేశ్, కొమ్ము రమేశ్, ధనుంజయ్య గౌడ్ పాల్గొన్నారు.


మంత్రి సీతక్కకు వినతి పత్రం అంజేస్తున్న దివ్యాంగులు

## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

మల్కాజిగిరి, డిసెంబర్ 19: దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు వినయ్ కోరారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ.. బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, మూడు చక్రాల మోటార్ వెహికిల్ వాహనాలను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శన్ముఖరావు, శైలజ, భిక్షం గౌడ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు

మల్కాజిగిరి, డిసెంబర్19: అల్వాల్‌లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం స్వామివారిని సూర్యప్రభ వాహనంపై పురవీధుల్లో ఊరేగించారు. ప్రత్యేక హోమం, పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కుషాయిగూడలోని శ్రీ పద్మావతి వేంకటేశ్వర స్వామి ఆలయం ఫౌండర్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఆలయ ఈవో వీరేశం, వంశీ, వెంకటేష్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, రామానుజాచార్యులు, గోపాల్, శవరామకృష్ణ, రాము, సురేందర్‌రెడ్డి, నాగేశ్, తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత పోటీల్లో చిన్నారుల ప్రతిభ..

రామంతాపూర్, డిసెంబర్ 19 : విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రామంతాపూర్‌లోని అరోరా కళాశాలలో మంగళవారం రాష్ట్ర స్థాయి భగవద్గీత పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో నగరంలోని పలు పాఠశాలలకు చెందిన చిన్నారులు అత్యంత ప్రతిభ కనబర్చారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్రీయ సహాయ కార్యదర్శులు సత్యం మాట్లాడుతూ.. బాల్యం నుండి భగవద్గీత అనే నినాదంతో 24 సంవత్సరాలుగా భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ప్రాంత ఉపాధ్యక్షుడు మల్లాది వెంకటరామనాథ శాస్త్రి , జగదీశ్వర్,ప్రాంత సంయోజకులు సోమన్న, సుబ్బరామయ్య, న్యాయ నిర్ణేతలు కేశవమూర్తి, జాన్ అబ్రహం పాల్గొన్నారు.

## ఆర్‌యూబీలు, ఆర్‌ఓబీలు నిర్మించాలి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, డిసెంబర్ 19: మల్కాజిగిరి నియోజకవర్గంలోని ప్రజలకు రైల్వే చక్రబంధం నుంచి విముక్తి కల్పించడానికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌ను కలసి రైల్వే లెవల్ క్రాసింగ్‌ల వద్ద ఉన్న గేట్లను తెరవడంతోపాటు ఆర్‌యూబీలు, ఆర్‌ఓబీలను నిర్మించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వాజ్‌పేయి నగర్ వద్ద ఉన్న లెవల్ క్రాసింగ్ వద్ద ఆర్‌యూబీని నిర్మించడానికి ఆమోదించారని, అయితే ప్రాజెక్ట్ పెండింగ్‌లో ఉందని అన్నారు. సఫిల్‌గూడ రైల్వే గేటు మూసివేయడంతో లక్షలాది మంది వాహనదారులు, ప్రజలు ఆనంద్‌బాగ్ చౌరస్తా నుంచి చుట్టు తిరిగి వెళ్లాల్సి వస్తుందని, వెంటనే సమస్యను పరిష్కరించాలని అన్నారు. రామకృష్ణాపురం ఫ్లై ఓవర్ వద్ద రద్దీని తగ్గించడానికి మరో ఫ్లై ఓవర్ నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. తుర్కపల్లి వద్ద ఆర్‌యూబీని నిర్మించాలని కోరారు. లోతుకుంట నుంచి భూదేవినగర్ వరకు రైల్వే ట్రాక్ వెంట ఉన్న నాలాలోని పూడికను తీయడం వల్ల వరద ముంపు సమస్య రాకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ కాలనీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, అనిల్‌కిశోర్, మేకల రా ము యాదవ్, అమీనుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## 21, 28లలో సదరం క్యాంపులు

మల్కాజిగిరి, డిసెంబర్ 19 : దివ్యాంగులుగా ధ్రువీకరించడానికి ఈ నెల 21, 28లలో సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులు తమ సమీపంలోని మీ-సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకొని, ఆధార్ కార్డు, ఫొటో, స్లాట్ బుక్ చేసుకున్న రశీదు, మెడికల్ రిపోర్ట్స్‌తో స్లాట్ బుక్ అయిన రోజు మల్కాజిగిరిలోని ప్రభుత్వ ఏరియా దవాఖానకు రావాలని కోరారు. సదరం క్యాంపు ఉదయం 9 గంటల నుంచి ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు.

## ఆంజనేయస్వామికి పూజలు



నేరేడ్‌మెట్, డిసెంబర్ 19: ధనుర్మాసం సందర్భంగా మంగళవారం ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో వెలసిన సంక ట విమోచన ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.


**BEFORE THE HON'BLE ARBITRATOR SRI.JUSTICE A. RAJASEKHAR REDDY GARU, HYDERABAD.**
**ARBITRATION APPLICATION NO.5 OF 2023**
BETWEEN
E.Chandrasekhar Goud ....Petitioner
AND
Mandala Anjaneyulu & others.
To ....Respondent
2) VIKRAM DILIP PATIL, S/o. Sri DILIP PATIL, Resident of H.No. 16-7-88, Ramamurthi Nagar, Nellore, Andhra Pradesh-524001. CELL: 9700690391
3) Smt. D. JAYAMMA, W/o.Sri D. RAMAIAH, Resident of H.No 4-5-151/83, Villa No.83, Villa Orchids, Kowkoor, Secunderabad-500010. CELL: 8555998155
Please take notice that the above Arbitration Application No.5/2023 before the Hon'ble Arbitrator was filed to resolve the dispute with regard to the property admeasuring an extent of Ac.10.18 gts in Sy.No.247, 250 to 254 of Yapral Village, Alwal Mandal, Medchal Malkajgiri District. As the notices sent to above respondents was returned unsered, the Hon'ble Arbitrator permitted to take out notice by way of substitute service and posted the matter 06.01.2024 at on 11.00 AM i.e., at Sri.Justice A.Rajasekhar Reddy, (Retd), Plot NO.22-A, MLA Colony, Road No.12, Banjara Hills, Hyderabad for your appearance.
On that day you may appear before this Hon'ble Court on 06.01.2024 at 11.00 AM either in person or through an advocate, failing which the matter will be decided on merits.
**// BY ORDER OF THE COURT //**
**S.V.RAMANA, K. RAVI KUMAR**
**ADVOCATES**
**399/3rt, SR Nagar**
**Sr Nagar, Hyderabad-38**